డిఎస్సి-98 అభ్యర్థుల ఆందోళన

కడప అర్బన్ : అర్హులైన అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కలెక్టర్, డిఇఒ కార్యాలయాల ఎదుట డిఎస్సి- 98 అభ్యర్థులు మంగళవారం ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ లిస్టులో అభ్యర్థుల పేర్లు ఉంటే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఎంపికై 25 సంవత్సరాల అవుతున్న ఉద్యోగం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లాలో 580 మంది డిఎస్సి -98లో వెరిఫికేషన్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి విద్యాశాఖ అధికారులు పంపారని, కేవలం 172 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. మెరిట్ జాబితాలో ఉన్న అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు చంద్రమౌళి, మురళీమోహన్ రెడ్డి, ఎరుకలయ్య, శివాజీ, సుధాకర్, నారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, రమణారెడ్డి, జనార్ధన్, గుర్రప్ప, వెంకటరమణ, చంద్రశేఖర్, రమేష్, పుల్లయ్య, వాసు, రామ్మోహన్, రమణయ్య పాల్గొన్నారు.

బత్తాయికి 'వేరు' వైరస్

ఎండిపోతున్న చెట్లు - ఆందోళనలో రైతన్నలు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

బత్తాయికి వైరస్ సోకింది. దీంతో చెట్లను నిలువునా ఎండిపోతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 63706 ఎకరాలు బత్తాయి సాగవుతుంటే.. పులివెందుల నియోజకవర్గంలో 12292 మంది రైతులు 42, 6509 ఎకరాల్లో బత్తాయి పంటను సాగుచేస్తున్నారు. బత్తాయి పంట చేతికి రావడానికి దాదాపు ఐదేళ్ల సమయం పడుతుంది. ఐదేళ్లు రైతులకు పెట్టుబడే తప్ప ఆదాయం మాత్రం ఉండదు. ఐదేళ్లపాటు అధిక వ్యయం చేసి తీరా ఆదాయం వచ్చే సమయంలో చెట్టుకు వేరుగొంగళి వైరస్ సోకి చెట్లు చనిపోతున్నాయి. సుమారు ఐదు శాతం మేర చెట్లు చనిపోతుండడంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎకరాకు వంద చెట్లు ఉంటే వాటిలో సుమారు. ఐదు నుంచి పది చెట్లకు వైరస్ సోకి నిలువునా ఎండిపోతున్నాయి. దీంతో రైతుకు ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితి నెలకంది. అన్ని రకాల మందులు పిచికారి చేసినా ఎండిపోతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైరస్ సోకినా చాలా తక్కువ స్థాయిలో ఉండేదని పేర్కొన్నారుఉ. ప్రస్తుతం వాతావరణం మారుతుండంతో అనేక రసాయన ఎరువులు వాడినా చెట్లు చనిపోతున్నాయని వాపోయారు. ప్రభుత్వమే వైరస్ నివారణకు తగు సలహాలు సూచలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

మండలాల వారిగా..

మండలం పేరు	రైతుల సంఖ్య	ఎకరాలు
చక్రాయపేట	142	329
లింగాల	2635	8961
సింహాద్రిపురం	4417	17036
పులివెందుల	994	3314
వేముల	1102	3223
తొండూరు	2266	7154
వేంపల్లి	736	2282

వైరస్ సోకడంతో ఎండిపోయిన బత్తాయి చెట్లు

50 చెట్లు చనిపోయాయి

ఐదెకరాల పొలంలో చీనీచెట్లు వేశాను. వాటిలో 50 చెట్లు చనిపోయాయి. నిత్యం తోటలో ఉంటాను. కాని పురుగుల బారి నుండి చెట్లను రక్షించుకో లేకపోయాను. 8 సంవత్సరాల చెట్టుకు 70 నుంచి 90 కేజీలు కాయలు వస్తాయి. 50 చెట్లు చనిపోవడం వల్ల దాదాపు నాలుగు టన్నుల నష్టం వాటిల్లింది. మందులు కొట్టినా ప్రయోజనం లేదన్నారు .

-రాచమల్లు కరుణాకర్ రెడ్డి బోనాల గ్రామం లింగాల మండలం

ట్రైకో డెర్మా, మైక్రోరైజా పిచికారి చేయాలి

బత్తాయికి వేరుకుళ్ళ పురుగు వల్ల చెట్లు చనిపోతున్నాయి. రైతులు ట్రైకోడెర్మా, మైకోరైజ మందులను పిచికారి చేయాలన్నారు. చెట్టు చుట్టూ ఒక అడుగు మట్టిని తీసి ఎరువులో ట్రైకో డెర్మా, కానీ మైక్రోరైజా కానీ కలిపి చెట్టుకు చల్లి నీరు కట్టాలి.. తేమ శాతం తగ్గకుండా చూసుకోవాలి. గొంగళి పురుగు సోకే చెట్టు ప్రారంభ దశలో ఆకుపచ్చ గా మారుతుంది. గమనించి మందులు పిచికారి చేసుకోవాలి.

- రాఘవేంద్రారెడ్డి, ఉద్యానవనాధికారి

విద్యాకానుక కిట్లు సిద్ధం చేయాలి

విద్యాశాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి 'జగనన్న విద్యా కానుక' కిట్లను అన్ని పాఠశాలల్లో పంపిణీకి సిద్ధం చేయాలని మనబడి 'నాడు-నేడు'పనులను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధితాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలులో 'నాడు నేడు'-2 పనుల పురోగతిపె జెసి జి. గణేష్ కుమార్‌తో కలిసి విద్యా శాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కిట్లను అన్ని రకాల కం పోనెంట్లతో కలిపి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంఇఒలు, ఎపిఒలు వారి పరిధిలోని అన్ని పాఠశాలలకు విద్యా కానుక కిట్లలో ఏ ఒక్కటీ కొరత లేకుండా సిద్ధం చేయాలన్నారు. రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి 10 కాంపో నెంట్స్‌ను ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేసిన తర్వాతే అదనపు తరగతుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. రానున్న విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలను అన్ని రకాల వసతులతో సుందరంగా తీర్చి దిద్దాల న్నారు. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాద కరమైన వాతావరణాన్ని కల్పించి విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసు కోవాల న్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రా ల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపిం చకుండా విద్యాశాఖ అధికారులు, వైద్యా ధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. ప్రభాకర్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీని వాసులరెడ్డి, ఎపిఇ డబ్ల్యు ఐడిసిఇఇ కరుణాకర్‌రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

బస్టాండ్ అభివృద్ధికి కృషి : ఆర్‌టిసి చైర్మన్

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

అధికారులతో మాట్లాడుతున్న చైర్మన్

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆర్టిఇసి చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డితో కలిసి ఆర్‌టిసి బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థన మేరకు బస్టాండ్ అభివృద్ధి చేయడంలో భాగంగా పరిశీలనకు వచ్చానని తెలిపారు. ప్రహరీ, సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆర్‌టిసి బస్టాండ్ ప్రహరీకి, అభివృద్ధికి సహకరించాలని కోరగా ఆయన స్పందించి పరిశీలనకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కడప ఆర్‌ఎం, బద్వేల్ డిపో మేనేజర్, స్థానికులు పాల్గొన్నారు.

నేడు కోదండ రామస్వామి వార్షికోత్సవం

ప్రజాశక్తి - వల్లూరు

స్థానిక ఉన్నత పాఠశాల వద్ద వెలసిన శ్రీ కోదండరామ స్వామి ఆలయ దశమ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహ కులు పేర్కొన్నారు. స్వామివారికి ఉదయం నుంచి పాలాభిషేకం , పుష్పాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శనం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దశమ వార్షికోత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలు ఏర్పాటు చేస్తామని బుధవారం ఉదయం 6 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, వృషభరాజుల యజమానులు రూ.500 ఎంట్రీఫీజు కట్టి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.25 వేలు, మూడో బహుమతి, 20 వేలు, నాల్గో బహుమతి రూ.15 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు, ఆరో బహుమతి రూ.8 వేలు, ఏడో బహుమతి రూ.5 వేలు, ఎనిమిదో బహుమతి రూ.3 వేలు అందజేస్తామని తెలిపారు.

అడివయ్య సత్రం కబ్జాకు యత్నం

ప్రజాశక్తి-అట్లూరు

గతంలో కాలిబాటన వెళ్లే బాటసారులకు సేదనిచ్చే అట్లూరు క్రాస్‌రోడ్డులోని అడివయ్య సత్రాన్ని ప్రస్తుతం కబ్జా చేసేందుకు పలువురు యత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అట్లూరు రెవెన్యూ పొలంలోని 1013/2 సర్వే నెంబరు 8 సెంట్ల స్థలంలో కడప-బద్వేల్ ప్రధాన రహదారికి పక్కనే సత్రం ఉంది. ప్రయాణికులు సేద తీరడానికి సత్రం సమీపంలోనే మర్రి చెట్టు, దాహార్తి తీర్చడానికి తాగునీటి దిగుడు బావి కూడా ఉంది. పూర్వం యాదవ వంశీకులైన స్థానికుడు చేతల అడివయ్య బాటసారులకు అండగా నిలవాలన్న సంకల్పంతో చందాలను పోగుచేసి సత్రాన్ని నిర్మించారు. వ్యాపార సముదాయాలకు కలిసొస్తుందనే దురాలోచనతో కొందరు ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారు. తప్పుడు పత్రాలతో వారి వారసులమని ప్రచారం చేసుకుంటూ కొందరు హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. అడివయ్య సత్రం ప్రాంగణంలో దుకాణాలు ఏర్పాటుచేసి అక్రమాలకు తెరలేపారు. అడివయ్య సత్రం వద్ద జరుగుతున్న ఆక్రమాలను అడ్డుకోవాలని అట్లూరుకు చెందిన అడివయ్య వంశీకులు అట్లూరు తహశీల్దార్‌కు విన్నవించారు 90 ఏళ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే అడవయ్య సత్రాన్ని కబ్జాకు గురికాకుండా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పట్టెం వెంకట సుబ్బారెడ్డి అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు సత్రాలను వ్యాపార కేంద్రాలుగా చేయడాన్ని తప్పుబట్టారు. సత్రాన్ని ఆక్రమించవద్దని ఫ్లెక్సీలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు : తహశీల్దార్

అట్లూరు క్రాస్ రోడ్డులోని అడివయ్య సత్రాన్ని ఎవరైనా ఆక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీవాణి పేర్కొన్నారు. ఎవరైనా ఆక్రమించినట్లు సమాచారం వస్తే తనకు తెలియజేయాలన్నారు.

ఆక్రమణకు గురికానున్న సత్రం

కులం పేరుతో దూషించిన సిఐ, ఎస్ఐలపై ఫిర్యాదు

ప్రజాశక్తి- కడప అర్బన్

ఇండియన్ లాయర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు సి.సుబ్రమణ్యం, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పి.చంద్రశేఖర్, సిపిఐ నగర కార్యవర్గసభ్యులు ఎస్.కె. మైనుద్దీన్‌ను కొట్టి, కులం పేరుతో దూషించిన కడప తాలూకా సిఐ ఉలసయ్య, ఎస్ఐలు రామక్రిష్ణ, తాహిర్ హుస్సేన్ పై మానవ హక్కుల సంఘానికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అఖిలపక్ష నాయకుల పేర్కొన్నారు. మంగళవారం ఎఎస్‌పి తుషార డూడీ, కడప డిఎస్‌పి షరీఫ్‌ను వారు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈఏడాది ఏప్రిల్ 29న సిపిఐ, సిపిఎం దేశవ్యాప్త ప్రచారభేరిలో భాగంగా నగరంలోని ఐటిఐ కూడలిలో శాంతియుతంగా సభ నిర్వహించేందుకు వచ్చిన సిపిఐ, సిపిఎం నాయకులను సిఐ, ఎస్ఐలు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచక్షణా రహితంగా కొట్టి అసభ్యకర పదజాలతో తిట్టడంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు బి. హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్. అబ్దుల్ సత్తార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. మనోహర్, బి.ఎస్.పి నాయకులు గురప్ప, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి గంగా సురేష్, నగర కార్యదర్శి ఎస్.కె మైనుద్దీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శకుడు 'దాచూరి'

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శకుడు దాచూరి రామిరెడ్డి అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు తెలిపారు. మంగళవారం దాచూరి రామిరెడ్డి ఏడవ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని యుటిఎఫ్ భవన్‌లో దాచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వాలు ఏవైనా పోరాట పంథాను ఎంచుకుని పోరాటాల ద్వారానే ఫలితాలు సాధించుకోవచ్చని నిరూపించిన మహనీయుడు దాచూరి అని తెలిపారు. ఆనాటి నాయకుల త్యాగస్ఫూర్తిని, వారు సాధించిన హక్కులను కాపాడుకోవడం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, ఏజాస్ అహ్మద్, నాయకులు దేవదత్తం, శ్యాంసుందర్, జహీర్ అబ్బాస్, సి వి ఎస్ ఎన్ బాబు, అబ్దుల్ గని, జావీద్, ప్రకాష్ బాబు, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కేసులు : డిఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

తల్లిదండ్రుల పట్ల పిల్లలు నిర్లక్ష్యం వహిస్తే కేసులు పెట్టి రిమాండ్‌కు తరలిస్తామని డిఎస్‌పి ఎమ్‌డి షరీఫ్ హెచ్చరించారు. మంగళవారం డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రెండు మృతదేహాలను తాము గుర్తించి విచారించామని పేర్కొన్నారు. ఆర్థిక స్తోమత లేక కుమారులు మృతదేహాలను రోడ్డు పక్కన ఉన్న లోయల్లో వేసినట్లు విచారణలో తేలిందన్నారు. ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. సమావేశంలో సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.



డిఇఒకు వినతి పత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

గంగరాజు తీరు సరికాదు : ఫ్యాప్టో

కడప అర్బన్ : ఎస్‌సిఇఆర్‌టి అసెస్మెంట్ సెల్ సభ్యులు ఎన్.వి. గంగరాజు వీరపునాయనపల్లె మండలం పాలగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పట్ల వ్యవహరించిన తీరు సరైంది కాదని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్, సెక్రటరీ జనరల్ షేక్. మొహమ్మద్ ఇర్షాద్ పేర్కొన్నారు. యస్‌టియుభవన్‌లో మంగళవారం నిర్వహించిన ఫ్యాప్టో సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీఈఆర్టీ అసెస్మెంట్ సెల్ సభ్యునిగా గంగరాజు పాఠశాలలను సందర్శించే సందర్భంలో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సవరించే విధంగా సూచనలు, సలహాలు చేయాలి తప్ప పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. తన పరిశీలనలో గమనించిన విషయాలను పై అధికారులకు నివేదించాలి తప్ప తానే ఫొటోలు, వీడియోలు తీసి వాటిని సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్, ప్రింటింగ్ మీడియాలలో ప్రచారం చేయడం ముమ్మాటికి కక్షపూత చర్య అని తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కించ పరచడమేనని చెప్పారు. ఇలాంటి పద్ధతులు భవిష్యత్తులో పునరావృతం కా కుండా గంగరాజుపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి

న్యాయం కోసం సమన్వయంతో పనిచేద్దాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి

ప్రజాశక్తి-కడప

న్యాయం కోసం, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం మనందరం కలసికట్టుగా సమన్వయంతో పని చేద్దామని జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వి శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. మంగళవారం కడప న్యాయవాదుల సంఘం(బార్ అసోసియేషన్) అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కడప బార్ అసోసియేషన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు తాను కూడా న్యాయవాదిగా పనిచేశానని, న్యాయవాదుల సంక్షేమానికి ఎటువంటి సహకారం అందించేందుకు అయినా తాను సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. జిల్లా కోర్టు ఆవరణలో క్రిమినల్ కోర్టుల భవన సముదాయ నిర్మాణ పనుల ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నట్లు తన దృష్టికి కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీసుకువచ్చారని, ఈ పనులు త్వరగా ప్రారంభించేందుకు హైకోర్టు రిజిస్ట్రార్ తో, పోర్టు పోలియో జడ్జితో తాను మాట్లాడి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈనెల 13న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించే జిల్లాను రెండో స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి సి.ఎన్. మూర్తి, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి, కడప బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.ఎస్. బాలసుబ్రమణ్యం వందన సమర్పణతో సమావేశం ముగిసింది. సమావేశంలో కడప బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. సమావేశానంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి సీనియర్ న్యాయవాదులను, జూనియర్ న్యాయవాదులను పరిచయం చేసుకున్నారు.

సర్టిఫికెట్ పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

కడప : ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారం రోజులపాటు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ సూచించారు. ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప ఎన్ఎస్ఎస్ యూనిట్-2 స్పెషల్ క్యాంపు ముగింపు కార్యక్రమం కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ వారం రోజులు పాటు నిర్వహించిన ఈ స్పెషల్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ సేవా కార్యకమాలు నిర్వహించి గ్రామస్తుల మన్నలను పొందడం అభినం దనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యోగి వేమన యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ నరాల వెంకట్రామిరెడ్డి ఎన్ఎస్ఎస్ యోగివేమన యూనివర్సిటీ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి, కళాశాల పిఒ డాక్టర్ అంకాల నాగరాజు, శివరామకృష్ణ, డాక్టర్ వై. సావిత్రి, నరసింహారావు, రవి శేఖర్, నీలయ్య, శ్రీనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నెల్లూరు జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

అండర్ -23 వన్డే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టుపై 73 పరుగుల తేడాతో నెల్లూరు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగుకు దిగిన నెల్లూరు జట్టు 39.4 ఓవర్లలో 180 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని సాకేత్ రామ్ 68 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని సూర్య మూడు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 181 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగుకు దిగిన చిత్తూరు జట్టు 31.2 ఓవర్లలో 107 పరుగులకు ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన వేరొక మ్యాచ్‌లో అనంతపురం జట్టుకు చెందిన చెందిన దత్తారెడ్డి సెంచరీ చేయడంతో అనంతపురం జట్టు 133 పరుగుల తేడాతో కర్నూలుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగుకు దిగిన అనంతపురం జట్టు 44.2 ఓవర్లలో 256 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులో నీ దత్తారెడ్డి అద్భుతంగా బ్యాటింగ్‌లో రాణించాడు. 69 బంతులు ఎదుర్కొని నాలుగు బౌండరీలు, 10 బౌండరి సిక్కులు సాయంతో 104 చేశారు. రేవంత్ రెడ్డి 35 (నాట్ అవుట్) పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని ఇస్మాయిల్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు.

రోడ్డుపై వర్షపు నీరు - అవస్థల్లో ప్రజలు

ప్రజాశక్తి-కాశినాయన

రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపునీరు

మండల పరిధిలోని మిద్దెల పంచాయతీకి చెందిన నరసన్న పల్లె లో ప్రధాన రహదారిలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలకు ఇబ్బందిగా మారింది. మోకాటిలోతు నీరు ఉండడంతో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడింది. నరసన్న పల్లెలో సుమారు వందకుపైగా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గ్రామంలో చిన్నపాటి వర్షం కురిసినా ప్రధాన రహదారి అంతా ఏరును తలపిస్తుంది. దీనికంతటికీ కారణంగా డ్రైయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమేనని స్థానికులు వాపోతున్నారు. డ్రెయినేజీ నీరు ఎటూ వెళ్లలేక రోడ్డుపైకి రావడంతో స్థానికులు రాకపోకలు సాగించలేక పోతున్నారు. వర్షం మోస్తారుగా కురిస్తే తగ్గు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి నీరు వెళ్లే ప్రమాదముంది. ఎవరి ఇంటి వద్ద వారు నీరు రాకుండా ఎత్తుగా మట్టిని తోలుకుంటున్నారు. నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే విషజ్వరాలు ప్రబలే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండలాధికారులు స్పం దించి డ్రెయినేజీ వ్యవస్థను బాగు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైవీయూలో ఎన్ఎస్ఎస్‌పిఒల నియామకం

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ల నియామకం చేపట్టారు. నూతనంగా డాక్టర్ ఎస్.వి. వెంకటరమణ , డాక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి, డాక్టర్ ఎస్ సునీత, డాక్టర్ కె. శ్రీనివాస రావుకు నియామకపు పత్రాలను ప్రిన్సిపల్ కె. కృష్ణారెడ్డి తన ఛాంబర్‌లో అందజేశారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్.ఎన్. వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆఫీసర్లు పత్రాలు అందుకున్నారు.

14న ముస్లిం ఐక్యవేదిక సమావేశం

ప్రజాశక్తి - కడప అర్బన్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సలావుద్దీన్

తిరుపతిలో ఈ నెల 14న నిర్వహించే ముస్లిముల సమావేశం విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పట్టణంలోని బాబు జగజీవన్ రామ్ భవనంలో ముస్లిం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున ముస్లిములు పాల్గొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి, జాయింట్ సెక్రటరీ సయ్యద్ నూర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్, మదనపల్లి అధ్యక్షులు ఫయాజ్, నజీర్ పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి - కడప అర్బన్

మజ్జిగ ప్యాకెట్ అందజేస్తున్న సరస్వతి

పేదలకు సేవ చేయడం సామాజిక బాధ్యతగా భావించాలని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ జాయింట్ సెక్రటరీ సరస్వతి అన్నారు. మంగళవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వేసవి వేడి నుంచి ప్రజలకు కొంత ఉపశమనం కల్పించే ప్రయత్నంలో భాగంగా రెండు మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు, అరటిపండు 250 మందికి అందజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎం. వివేకానంద రెడ్డి మాట్లాడుతూ మే లో మధ్యాహ్నం పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నగరంలోని వివిధ కూడలిలో పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అకౌంటెంట్ చంద్ర ఓబుల్ రెడ్డి, వెంకటేష్, చంద్ర, సంధ్యారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించాలి

కడప అర్బన్ : నాడు- నేడు రెండవ విడత పనులు జరుగుతున్న పాఠశాలలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులందరూ వేసవి సెలవుల్లో తప్పని సరిగా హాజరు కావాలన్న నిబంధనలను సడలించాలని ఎస్‌టియు నాయకులు కడప ఆర్‌జెడి వెంకటక్రిష్ణారెడ్డిని కోరారు. మంగళవారం ఆర్‌జెడి కార్యాలయంలో ఎస్టీయు జిల్లాశాఖ పక్షాన ఆర్జేడీని కలిసి అభినందనలు తెలియజేశారు. సంధర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, జి.చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నాడు నేడుతో మౌలిక వసతుల పరంగా పాఠశాలలు అభివృద్ధి చెందడం సంతోషకరమని, అందుకు ఉపాధ్యాయులుగా అన్ని రకాలుగా సహకరిస్తామని చెప్పారు. కొన్నినెలలుగా నిధులు సమర్చకుండా వేసవి సెలవులకు ముందు నిధులిచ్చి ఉపాధ్యాయులు వంతుల వారిగా ఒకొక్కరు పనిచేయాలని నిబంధనలు విధించడం సరైందని కాదన్నారు. వెంటనే నిబంధనలు సడలించాలని కోరారు. ఆర్‌జెడి స్పందిస్తూ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

సిఎం జగన్‌కు జ్ఞానోదయం కావాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

మద్యానికి వ్యతిరేకంగా పులివెందుల పట్టణంలోని చిన్నారెడ్డి కాలనీకి చెందిన మహిళలు నిరసన చేపట్టారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జ్ఞానోదయం కలగాలని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిందేమో దశలవారీ మద్యనిషేధం.. ఆచరణలో మాత్రం దశలవారీగా మద్య నిషా పథకంగా మారిందని విమర్శించారు. మద్యాన్ని జగన్ ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడడం గర్హనీయమన్నారు. 2018-19లో రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం రూ.6220 కోట్లు కాగా, 2022-23లో అది రూ.25790 కోట్లు అన్నారు. ఇప్పటికైనా మద్య నిషేధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళా ఓటర్లే రాష్ట్రవ్యాప్తంగా వైసిపిని ఓడిస్తారని అన్నారు. పులివెందుల మహిళలు తమ మనోభావాలు తెలిపిన తర్వాతైనా రాష్ట్రవ్యాప్తంగా మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని కోరారు. లేకపోతే పులివెందుల మహిళా ఓటర్లే జగన్‌ను ఓడిస్తారని చెప్పారు.

టిబి కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ టిబికి సంబంధించి ప్రతినెల ఐదు మందికి స్యూటం టెస్టులు చేయించాలన్నారు. టిబి ఉన్నవారిని ఎంఎల్‌హెచ్‌పిలు తప్పకుండా విజిట్ చేస్తూ, వారికి సంబంధించిన కార్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. పిహెచ్‌సిలో ప్రతి నెల ఎనిమిది తగ్గకుండా ప్రసవాలు చేయించాలన్నారు. అంగన్వాడీలో పౌష్టికాహారం తీసుకునేలా ఆశాలు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు చర్యలు తీసుకోవాలని సూచించారు. లెప్రసీ, హెచ్‌ఐవిలను గుర్తించి మందులు అందేలా చూడాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో తప్పనిసరిగా గర్భిణులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ ఉబేదేష్, డాక్టర్ కావ్యమాధురి, సిహెచ్‌ఒ రామాడు, టిబి సూపర్‌వైజర్ సురేష్‌బాబు, సూపర్వైజర్ సరస్వతి, క్లస్టర్ పర్యవేక్షకులు భాస్కర్, నారాయణరెడ్డి, రమేష్, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని మడూరు గ్రామంలో మోసపూరితంగా భూమిని రిజిస్టర్ చేయించుకున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మైనుద్దీన్ తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఎస్‌ఐ మాట్లాడుతూ మడూరు గ్రామానికి చెందిన ఏసూరి గంగులగారి శేషారెడ్డి (చిన్నయ్య) 1988లో సర్వేనెంబర్ 24 నుంచి 27లో ఐదు ఎకరాల పొలాన్ని జి.పెద్ద వెంకటసుబ్బయ్య నుంచి రూ.44 వేలకు కొనుగోలు చేసి రిజిస్టర్ పొందాడన్నారు. అయితే గ్రామానికి చెందిన ఎన్.రాంప్రసాద్‌రెడ్డి, ఎం.కుమార్, ఎల్లారెడ్డి ఆ భూములను ఏడేళ్ల క్రితం మృతి చెందిన పెద్ద వెంకటసుబ్బయ్య అనే వ్యక్తికి చెందిన భూములుగా సృష్టించి, అతని భార్య పావమ్మ పేరుకు భూములను వచ్చేలా పావులు కదిపారు. ఆమె వద్ద నుండి 2021లో రూ.6.06 లక్షలకు భూములు కొన్నట్లు మోసపూరిత రిజిస్టర్ చేయించుకున్నారు. ఇందుకు సంబంధించి శేషారెడ్డి ఫిర్యాదు మేరకు రాంప్రసాద్‌రెడ్డి, కుమార్, ఎల్లారెడ్డిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ వివరించారు.

నేడు గుంతచియ్యపాడులో బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని గుంతచియ్యపాడు గ్రామంలో బుధవారం ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. రుక్మిణి వేణుగోపాలస్వామి సహిత గంగమ్మతల్లి మహోత్సవాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొదటి స్థానంలో నిలిచిన ఎద్దు యజమానులకు రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, 4వ బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు, 6వ బహుమతిగా రూ.5వేలు, ఏడవ బహుమతిగా రూ.3వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అసాంఘిక శక్తులను పోషిస్తున్న టిడిపి

పులివెందుల రూరల్ : అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్న పార్టీ టిడిపి అని పులివెందుల పురపాలక చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. స్థానిక వైఎస్ మనోహర్‌రెడ్డి నివాస ప్రాంగణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం చక్రాయపేట మండలం నాగులకట్టపల్లెలో రామయ్య భూమిలో వేసుకున్న షెడ్లను మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తన అనుచరులతో వెళ్లి అక్కడ ఉన్న వ్యక్తులను బెదిరించడం ఏంటని వారు ప్రశ్నించారు. సొంత భూమిలో షెడ్లు వేసుకునే అధికారం వారికి లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడే ఇలా చేస్తున్న బీటెక్ రవి అధికారంలోకి వస్తే వైసిపి నాయకులను బతకనిచ్చేలా కనిపించడంలేదన్నారు. ఈ విషయానికి సంబంధించి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి (వాసు) వీరికి వత్తాసు పలకడాన్ని తప్పుపట్టారు. ప్రజల మద్దతు దాక్కుమొదట్లను పరిశీలిస్తామని సవాల్ విసిరారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, ఒ.రసూల్, కోళ్ల భాస్కర్, చంద్రమౌళి సంపత్, దాసరి చంద్రమౌళి, నాగరాజు, రాజేష్, బాదుల్లా, నాయకులు పాల్గొన్నారు.

భూపేష్‌రెడ్డికి ధన్యవాదాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మండలంలోని గూడెంచెరువు పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీలో నీటి సమస్య ఏర్పడడంతో టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సహకారంతో నీటి సమస్య తీర్చారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం భూపేష్‌రెడ్డి వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో సరఫరా చేశారు. కార్యక్రమంలో రమణారెడ్డి, దస్తగిరి, బాలు యాదవ్, అంజి, సాయి, శ్రీరాములు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించి తీరుతాం : ప్రవీణ్

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరులో టిడిపిని గెలిపించి తీరుతామని చంద్రబాబుకు చెప్పినట్లు టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాదులోని చంద్రబాబు స్వగృహంలో ఆయనను ప్రవీణ్ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తాజా రాజకీయాలు, పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలపై చర్చించామన్నారు. నియోజకవర్గంలో జరగబోవు లోకేష్ పాదయాత్ర ఏర్పాట్లపై చర్చించామన్నారు. పార్టీ జోన్-5లోని 35 నియోజకవర్గాల్లో ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని విషయాల్లో ప్రథమస్థానంలో నిలిపినందుకు చంద్రబాబు ప్రవీణ్‌రెడ్డిని అభినందించారు.

సిరులు కురిపిస్తున్న బూడిద గుమ్మడి

- ఇతర రాష్ట్రాలకు ఎగుమతి.. గిడ్డంగులు ఏర్పాటు చేస్తే మరింత విస్తీర్ణం

సాగులో ఉన్న బూడిద గుమ్మడి పంట

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

బూడిద గుమ్మడికాయ సాగు రైతులకు సిరులనిస్తోంది. ఈ ప్రాంతంలో సాగయ్యే బూడిద గుమ్మడికాయ తమిళనాడు, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. ఈ నేపథ్యంలో వాటికి సంబంధించి గిడ్డంగులు ఏర్పాటు చేస్తే బూడిద గుమ్మడి కాయ సాగు విస్తీర్ణం పెరుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ పంట సాగుకు ఖర్చుతోపాటు నీరు అవసరం కూడా తక్కువేనని అంటున్నారు. దీంతో రైతులు బూడిదగుమ్మడి కాయ సాగుకు ఆసక్తి చూపుతున్నారు. తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా ఈ పంటను పండిస్తారు. మన రాష్ట్రంలో కూడా ఈ పంటను పండించడానికి రైతులు ముందుకు వస్తున్నారు. తక్కువ ఖర్చుతో పంట సాగు చేయొచ్చు. అధిక లాభాలు పొందవచ్చని రైతులు పేర్కొంటున్నారు. గిడ్డంగులు ఏర్పాటు చేసి బూడిద గుమ్మడికాయ నుంచి విత్తనాలు తయారు చేసే యంత్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే విస్తీర్ణ శాతం పెరుగుతుందని రైతులు సూచిస్తున్నారు. బూడిద గుమ్మడి కాయ, విత్తనాల్లోనూ, తీగలోనూ కూడా ఔషధ గుణాలున్నాయని సూచిస్తున్నారు. కడుపులో మంట, ఉబ్బరంగా ఉండడం, దాహం ఎక్కువగా ఉన్నప్పుడు బూడిద గుమ్మడి చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. అలాగే మలబద్ధకంతో బాధపడే వారు రోజూ బూడిద గుమ్మడికాయను ఆహారంలో భాగంగా తీసుకుంటుంటే ఉపశమనం కలుగుతుందని పలువురు చెబుతున్నారు. అంతేకాదు ఈ విత్తనాల నుంచి తీసిన నూనెని చర్మవ్యాధుల నివారణలో వాడుతుంటారు. ఇంకా బూడిద గుమ్మడి తీగ రసాన్ని అధిక రక్తపోటు, నిద్రలేమితో బాధపడే వారికి ఇస్తే మంచి ఫలితం ఉంటుందని ఆయుర్వేదం చెబుతోంది. అంతేకాదు నీరు అధికంగా ఉండే బూడిద గుమ్మడిలో కార్బొహైడ్రేట్లు, కొవ్వు అతి తక్కువ శాతం ఉంటుంది. దీంతో డైటింగ్ చేసే వారు ఎక్కువగా వాడుతున్నారు. వీటివల్ల బూడిద గుమ్మడికాయకు మంచి గిరాకీ ఉంటుందని రైతులు వివరించారు.

సాగు విధానం..

ఈ పంటకు వేడి వాతావరణం అనుకూలిస్తుంది. 20 రోజులకు ఒకసారి తడి అందించినా సరిపోతుంది. తేలికపాటి బంకమట్టి నేలలు చాలా అనుకూలం. ఇది తీగ పంట కావడంతో నీటి సౌకర్యం తక్కువగా ఉన్న రైతులు డ్రిప్ ఆధారంగా సాగు చేసుకోవచ్చు. విత్తనాలను రెండు సెంటిమీటర్ల లోతులో నాటాలి. విత్తే ముందు ఎకరాకు ఆరు నుంచి ఎనిమిది టన్నుల పశువుల ఎరువు, ఒక బస్తా భాస్వరం, 20 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను గుంతల్లో వేసుకోవాలి. నత్రజనిని సమపాళ్లల్లో పూత, పిందె దశలో వేయాలి.

- కర్ణ అమరేష్‌రెడ్డి, రైతు

పెట్టుబడి రూ.15వేలు.. ఆదాయం రూ.లక్ష

తమిళనాడు నుంచి బూడిద గుమ్మడి విత్తనాలను తెప్పించా. మామిడి తోటలో పాదులు చేయించి డ్రిప్ ద్వారా సాగు చేశా. ఎకరా భూమికి విత్తనాల కోసం రూ.3,500 ఖర్చయింది. ఇతరత్రా ఖర్చులు కలుపుకొని మొత్తం మీద పెట్టుబడి ఎకరాకు రూ.105వేలు. కేరళ, తమిళనాడు, స్థానిక వ్యాపారులు బూడిద గుమ్మడిని కొనుగోలు చేశారు. ఎకరా పంటకు రూ.1.15 లక్షలు రాబడి రాగా ఖర్చులు పోను రూ.లక్ష వరకు మిగిలింది. బోరులో వచ్చే నీరు తక్కువగా ఉండడంతో వేరే పంటకైతే అర ఎకరా సాగుచేసే నీటితోనే నాలుగెకరాలు బూడిద గుమ్మడిని సాగు చేశా. నీటి సౌకర్యం తక్కువగా ఉన్న రైతులకు ఈ పంట ఎంతో మేలు. మార్కెట్లో ధరలు కూడా ఆశాజనకంగానే ఉన్నాయి.

- పెద్దమల్లు మదన్‌మోహన్‌రెడ్డి, రైతు, కర్ణపాపయ్యపల్లి, లింగాల

సస్యరక్షణ శ్రేయస్కరం

బూడిద గుమ్మడికి సంబంధించి సస్యరక్షణ కలుపు నివారణకు మెటలాక్లోర్ మందును పిచికారీ చేయాలి. మొక్కలు రెండు నుంచి నాలుగు ఆకుల దశలో ఉన్నప్పుడు లీటర్ నీటికి మూడు గ్రాముల బోరాక్స్ కలిపి పిచికారీ చేస్తే ఆడపూలు ఎక్కువగా పూసి పంట దిగుబడి పెరుగుతుంది. ఈ పంటకు ఎక్కువగా గుమ్మడి పెంకు పురుగు, పండు ఈగతో నష్టం వాటిల్లుతుంది. నివారణకు కార్బరిల్ 50 శాతం పొడిని మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి చల్లుకోవచ్చు. పండు ఈగ నివారణకు పది మిల్లీలీటర్ల మలాథియాన్‌ను 100 గ్రాముల చక్కెర లేదా బెల్లం పాకం నీటితో కలిపి తోటలో అక్కడక్కడ మట్టి ప్రమిదలలో పోసి పెట్టాలి. ఇక బూజు, బూడిద, వేరుకుళ్లు తెగుళ్లు తదితరాలకు మాంకోజెబ్ లేదా డైనోకాప్ తదితర మందులు పిచికారీ చేయవచ్చు.

- రాఘవేంద్రారెడ్డి, ఉద్యానశాఖాధికారి, పులివెందుల

గడువులోగా పూర్తి కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నిర్ణీత గడువులోపు మోడరన్‌లో జరిగే పనులన్నీ పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్‌రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం పులివెందుల పట్టణంలో జరిగే అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడో టౌన్‌లో భాగంగా జరుగుతున్న అన్ని పనులను ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు జరిగిన పనులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటేశులు, అన్ని శాఖల అధికారులు, పురపాలక చైర్మన్ వరప్రసాద్ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

పనుల నాణ్యతలో రాజీపడొద్దు

గోదాం పనులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అరటి పరిశోధన కేంద్రాన్ని మంగళవారం శ్రీనివాస్, ఎడి వెంకటేశ్వర్లు, నువ్వు డిహెచ్‌ఒ మైఖేల్ రాజీవ్, ఎడిహెచ్ సుభాషిణి, డిఇ పాహిం, ఇఇ వెంకటేశ్వరరావు, విజిలెన్స్ జెడి రాజశేఖర్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.13 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శీతల గోదాముల్లో రైతులు అరటి నిలువ చేసుకునేందుకు వీలుగా, అనుగుణంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అరటి జ్యూస్, అరటి చిప్స్ తయారు చేసే కేంద్రాన్ని రూ.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పనులను వారు పరిశీలించారు. ఈ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత కోల్పోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి, పిడి రవీంద్రనాథ్‌రెడ్డి, హెచ్‌ఒ రాఘవేంద్రారెడ్డి, మార్కెటింగ్ ఎడి ఆజాద్‌వలి, మార్కెటింగ్ ఎఇ మేఘనాథ్, వైయస్సార్ ఆర్టికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

అదనపు బస్సు సర్వీసు నడపాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నుండి పెద్దముడియం పట్టణానికి ప్రజల అవసరార్థం అదనపు సర్వీసు బస్సు నడపాలని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ కోరారు. ఆ మేరకు మంగళవారం ఆర్‌టిసి డిపో కార్యాలయంలో అధికారి రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ జమ్మలమడుగు నుండి ఆళ్లగడ్డకు రెండు రోజుల నుండి సుద్దపల్లి వద్ద రోడ్డు వేయడంతో అధికారులు సర్వీసులు నిలిపేశారన్నారు. దీంతో పెద్దముడియం వరకు అధికారులు ఒక సర్వీసుతో బస్సు నడుపుతున్నారన్నారు. ఇది ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. అటువైపు ఉప్పలపాడు, గుండ్లకుంట, బొడి తుప్పలపాడు, పాలురు వంటి గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు.

రాజుకు వినతిపత్రమిస్తున్న సిపిఎం నాయకులు

చుట్టుపక్కల గ్రామాల ప్రజల అవసరాల కోసం అధికారులు అదనంగా మరో బస్సు సర్వీసు నడపాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని 10వ వార్డు రెడ్డిగారి వీధిలో రోడ్డు నిర్మాణాలు చేపట్టినట్లు ఆ వార్డు కౌన్సిలర్ ఏ.సలోమి తెలిపారు. మంగళవారం రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా 10వ వార్డు వైసిపి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రూ.5 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి దృష్టికి ప్రజలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తీసుకొచ్చారన్నారు. ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణం పనులను తాము చేపట్టామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పనులు చేపట్టామన్నారు. 10వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, నగర పంచాయతీ పాలకవర్గానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్డిగారి వీధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం

నేడు వాహనాలకు వేలం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బుధవారం స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ కే.ఎస్ లత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు తమ ఆధార్ కార్డు, ఏదైనా ప్రూఫ్ తీసుకొని వేలంలో పాల్గొనవచ్చునని ఆమె సూచించారు.

చెక్కు అందజేస్తున్న మునిరాజారెడ్డి

సిఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి భద్రత

ప్రజాశక్తి - ముద్దనూరు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత అని మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి అన్నారు. మండలంలోని పెనికలపాడు గ్రామానికి చెందిన లబ్ధి దారుడు పెద్ద సుబ్బ రాయుడుకు మంగళవారం మునిరాజా రెడ్డి ఆధ్వ ర్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ రూ.2 లక్షలు చెక్కు ను అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ వివిధ రకాల జ బ్బులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరైనట్లు తెలిపారు. మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కొల్లు రవీంద్రకు ఘన సన్మానం

ఖాజీపేట : టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రను దాసరి సాధికార సమితి ఆధ్వర్యంలో మంగళ గిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. దాసరి సాధికార సమితి ఆధ్వ ర్యంలో మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. కార్య క్రమానికి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, రాష్ట్ర మెంబర్ ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, తుపాకుల శివలక్ష్మి, పార్లమెంట్ కన్వీనర్ గోవిందు, సుబ్బయ్య పాల్గొన్నారు.

రవీంద్రను సన్మానిస్తున్న దాసరి సాధికార సమితి ప్రతినిధులు

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No. 25/2023

Busireddy Malla Reddy @ Chinna Malla Reddy, son of Pedda Malla Reddy, age 47 years, Hindu, residing at Door No.4-90, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.

...Petitioner/Debtor

Vs

1.M. Balaji Reddy, son of Chenna Reddy, aged about 55 years, Hindu, residing at Door No.3- 42, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
2.R. Mal Reddy, son of R. Chinna Rami Reddy, aged about 80 years, residing at Door No.4-35, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
3.P. Rama Chandra Reddy, son of Mall Reddy, aged about 46 years, Hindu, residing at Door No.4-68, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District. Cell No.9538601442.
4.B. Mall Reddy, son of Pedda Malla Reddy, aged about 47 years, Hindu, residing at Door No.4-72, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
5.K. Madhusudhana Reddy, son of Saida Reddy, aged about 45 years, Hindu, residing at Door No.4-24, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
6.B. Kumari wife of Mallikarjuna Reddy, aged about 46 years, Hindu, residing at Door No.4- 72, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
7.R. Obula Reddy son of Gangi Reddy, aged about 60 years, Hindu, residing at Door No.2/34- 1, Vempalli town and Mandal,YSR District. Cell No.9440571180.
8.Sharieef, son of Rafi aged about 45 years, muslim, bike Mechanic, Shop Situated at Malik Complex, Vempalli town and Mandal, YSR District.
9.P. Ramesh Kumar Reddy, son of Siva Reddy, aged about 55 years, Hindu, residing at door No 2-454-1, Near High School, beside main Road, Vempalli town and Mandal, YSR District.
10.Y. Ravi Babu, son of Padmanabha Reddy aged about 45 years, Hindu, residing at Door No.26, Thallapalli Village, Vempalli Mandal, YSR District.
11.Y. Narasimha Reddy, son of Padmanabha Reddy, aged about 46 years, Hindu, residing at Door No.34, Thallapalli Village, Vempalli Mandal, YSR District. Cell No.9182879593.
12.R. Venkata Siva Reddy, son of mal Reddy, aged about 55 years, Hindu, residing Door No.4-25, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
13.T. Bali Reddy son of Obul Reddy, aged about 65 years, Hindu, residing Door No.3-95, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
14.M. Oligala Chenna Reddy, Chennaiah, aged about 75 years, Hindu, Door No.4-65, Duggannagari Palli Village, Vemula Manda!, and YSR District.
15.K. Ramana Reddy, son of Gangi Reddy, aged about 55 years, residing at Door No. 2-42, Basireddy Palli Village, V.N.Pallli Mandal, YSR District.
16.Venkata Rami Reddy, father's name not known, aged about 50 years, Hindu, RTC Driver, Residing at Door No.2-74, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
17.M. Oligala Rama Chandra Reddy, son of Chenna Reddy, aged about 45 years, Hindu, Door No.4-22, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
18.M. Bayapu Reddy, son of obul Reddy , aged about 70 years, Hindu, Door No.2/54, Cherlopalli Palli Village, Vempalli Mandal, YSR District.
19.M. Chinna Bayapu Reddy, son of Bayapu Reddy ,aged about 47 years, Hindu, Door No.2/65, Cherlopalli Palli Village, Vempalli Mandal, YSR District.
20.R. Ramulamma, wife of Gurivi Reddy,aged about 75 years, Hindu, residing at Door No.2- 55, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
21.V. Chenna Reddy son of Pullanna, aged about 65 years, Hindu, residing at Door No.4-22, Duggannagari Palli Village, Vemula Mandal, YSR District.
22.S.Yella Reddy son of S. Rami Reddy, aged about 60 years, Agriculturist, D.No. 2/63, Alavalapadu Village, Vempalli Mandal, YSR District-516350.
23.T. Srinivasula Reddy son of Subba Reddy aged about 47years, residillg at D.No.2/22, Arkatavemula Village, Proddatur Mandal, YSR District.
24.S. Malla Reeddy son of S. Rami Reddy, aged about 60 years, Agriculturist, residing at D.No. 25/145. Musalreddvaari oalli Villaae.Vemoa lli Manda!, YSR District.
25.Siva Gopal Reeddy son of Naga Malla Reddy, aged about 50 years, Agriculturist, residing at D.No.168-2, Srinivasapuram Village, Pendlimarri Mandal, YSR District.
26.Uthaiah son of Asebu, aged about 35 years, residing at D.No.12-22, opposite to R.G.B. Bank, Vemula village and mandal YSR District.
27.P. Obula Reeddy son of Kanda Reddy, aged about 60 years, Agriculturist, residing at D.No. 5/1-5, Kothapalli Village, Vemula Mandal, YSR District.
28.P. Prathap Reeddy son of Chinna Bayapu Reddy, aged about 45 years, Agriculturist, residing at D.No. 6-25, Kothapalli Village, Vemula Mandal, YSR District.
29.P. Bali Reddy son of Pesdda venkata Rami Reddy, aged about 45 years, Agriculturist, Residing at D.No. 2-322, Kothapalli Village, Vemula Mandal, YSR District.
30.Y. Jagan Mohan Reddy son of Gangi Reddy, aged about 48 years, Agriculturist, Residing at D.No. 2-52, GondiPalli Village, Vemula Mandal, YSR District.
31.P. Janardhan Reddy son of Chalama Reddy, aged about 43 years, Tirumala fest seeds, Residing at D.No. 41/2, Chinthalajuturu Village, Vemula Mandal, YSR District.

...Respondents/ Creditors

NOTICE

Whereas the petitioner filed the insolvency petition before the Honorable Principal Senior Civil Judge Court, Kadapa and the same is posted for your appearance on 23-06-2023, you are hereby directed to appear before the Honourable Court at 10.30 a.m., in person or through your counsel, otherwise the petition may be decided in your absence.

// BY ORDER OF THE COURT//

G.MADAN MOHAN REDDY, G.V.SREENIVASULU
Advocates for the petitioner
Kadapa City.

ఆలయాల అభివృద్ధికి రూ.80 కోట్లు

ప్రజాశక్తి - లింగాల

పులివెందుల నియోజకవర్గంలో పాడుబడిన ఆలయాల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసినట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన లింగాలలో శ్రీరామ ఆలయం పునర్నిర్మాణం సందర్భంగా మంగళవారం ఆయన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గండి క్షేత్రానికి రూ.15 కోట్లతో ఆల య పునర్నిర్మాణం జరుగుతోందన్నారు. నియోజక వర్గంలో ఎక్కడైనా ధూపదీపానికి నోచుకోని ఆల యాలను గుర్తించి వాటిని పునర్నిర్మాణం జరిగేలా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించారని తెలిపారు. దళితవాడ గ్రామాల్లో ప్రతి పున్నమి రోజు సీతారామ కళ్యాణం జరిగేందుకు ఉత్సవ విగ్రహాలను అందజేస్తామని గ్రామస్తులకు తెలిపారు. స్థానికులు గ్రామ సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు.

పట్టువస్త్రాలు తీసుకెళుతున్న ఎంపీ

13న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈ నెల 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు రెండవ అదనపు జిల్లా జడ్జి జి.ఎస్.రమేష్ తెలిపారు. జాతీయ న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ సూచనల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. రాజీపడతగిన అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులు లోక్‌అదాలత్‌లో ఇరుపార్టీల అంగీకారంతో సత్వర పరిష్కారం పొంద వచ్చన్నారు. ఈ కార్యక్రమం అన్ని కోర్టుల్లో జరుగుతుందన్నారు.

లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా పంచాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రభుత్వానికి చెడ్డపేరు తేకుండా లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా సరఫరా చేయాలని ఎంపిటిసి రాజ్‌కుమార్ సూచించారు. రేషన్ షాపుల నుండి సరఫరా చేస్తున్న బియ్యం పంపిణీని మంగళవారం గరుగు వీధిలో ఆయన పరిశీలించారు. ప్రతి వీధిలోకి మొబైల్ వాహనం వస్తుందని తెలిపారు.

బియ్యం పంపిణీని పరిశీలిస్తున్న రాజ్‌కుమార్

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

I.P.No. 26 OF 2023

Dr.Vurimi Janadhana, Son of Vurimi Subbarayudu, Hindu, aged about 55 years, Doctor by Profession, residing at Door No: 42/201-3-2, NGO Colony, Kadapa City.

...Petitioner/Creditor

Vs

Respondents/Debtors - Transferor & Transferee:-
1) Makam Anand, Aadhaar No.3680 0307 1940, Son of Late Makam Gopala Krishna, Hindu, aged about 55 years.
2) Makam Prabhavathi, Aadhaar No:5857 8398 1116, Wife of Makam Anand, Hindu, aged about 53 years, Both Respondents being husband and wife residing under on roof at Door No.42/548, NGO Colony, Kadapa City.

...Respondents/Creditors

NOTICE OF RESPODENTS/CREDITORS UNDER SECTION 9 OF PROVISION OF INSOLVENCY ACT 1920

Whereas the Petitioner/ Creditor filed the insolvency petition against both of you being Respondents/debtors/ to Adjudicate the Ist Respondent as Insolvent, by Set-aside/annulling the Registered gift deed dated: 21-02-2023 vide document No:1553/2023 executed (gifted) by Ist Respondent infavour of 2nd Respondent and the creditor insolvency Petition stands posted on 26.06.2023, therefore you being the Respondents/ Debtors here by Instructed to appear before the Hon'ble court on 26-06-2023 at 10-30 A.M. personally or through an Advocate, failing wchich the matter will be decide as Ex-parte.

//By Order of the Hon'ble Court//

S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN
Advocates for Petitioner/Creditor

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No. 602/2022

Chittari Venkateswarlu, Son of C.Kalangi Sesha iah, aged 60 years, Retired Government Teacher, presently residing at Door No.58/384-17-1, Sastri Nagar Colony, Akkayapalli, Choutapalli Road, Kadapa City. **...Petitioner/Plaintiff**

Vs

1. Chittari Venkateswarlu, son of Chittari Kalangi Seshaiah, aged 61 years, Agriculturist, residing at Door No.4/235-A2, Kolimi Street, Rajampeta Town, Annamayya District.
2. M.Dhanunjay, Son of M.Sriramulu, aged 41 years, residing at Door No.8/1276, Saipeta Street, Kadapa City and District.
3. Kotapati Venkatadri, son of Kotapati Venkata Subbaiah, aged 38 years, residing at Door No. 58/150-1-1, Akkayapalli, Kadapa City and District.
4. Nandyala Snakaraiah son of Nandyal Pullanna, aged about 63 years, residing at Door No.12/57, Pedda Choutapalle, Chemmumiyapeta Ilakha, Kadapa City and District.

...Respondents/Defendants

GENERAL NOTICE TO DEFENDANTS

ఇందుమూలముగా ప్రతివాదులు అయిన మీకు పై దావాలో తెలియజేయడం ఏమనగా వాది మీ పై దావా దాఖలా చేసియున్నారు. సదరు దావా మీ నోటీసుకు గాను 12.05.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు స్వయముగా గాని, లేక వకీలు ద్వారా గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టు వారు మీ పై పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//

S.S.D.RAMA SWAMY, LL.M.,
Advocate for the plaintiff,
Kadapa City. Cell: 9849410091.